## "DREAMS ARE MANI FESTATIONS OF REPRESSED DESIRES, USALLY SEXUAL IN NATURE" - FREUD



ఆమె – పుట్టటమే స్త్రీ కడుపులోంచి కాక పూలబుట్టలోంచి పుట్టుకొచ్చినట్లు అనిపిస్తోంది.

ఆమె వొంక చూస్తున్నాడు. అతనిలో యెన్నడూ తెలియని వింత విద్యుత్తులాంటి ప్రసార కంపన. ఏదో విద్యుత్తు తరంగాల సముద్ర కెరటం తనని తనలోకి గుంజేసినట్లు అనిపిస్తోంది కళ్ళనిండా తృప్తి – యెన్నడూ దేనికీ కలగని కొత్త తృప్తి. ఆమె వొళ్ళోకి వొరిగిపోవాలనీ, ఆమెని తన వొళ్ళోకి తీసుకోవాలనీ – యేదో తపన.

అతడి చూపులు ఆమె గుండెలమీద, వీపుమీద, పిరుదుల మీద – ఒకచోట అనేమిటి, ఒళ్ళంతా అతుక్కుపోయాయి.

తనని నిలేసిన ఆ చూపుల కళ్ళవొంక చూస్తూ నిలబడిపోయాడు.


ఆ చూపులు – కోరికతో నిండిపోయిన ఆ చూపులు – కోరికలో పుట్టి, కోరికలో పెరిగి, కోర్కికలో పండి, కోరికతో నిండి, కోరికతో మండే ఆ చూపులు – హిప్నాటిక్‌గా గుంజే ఆ కోరికల చూపులు – ఆమెనీ నిలేశాయి.

ఆమె చూపులు అతడి నడుము మీద నుంచి క్రిందికి జారాయి, అతడిని వెర్రెక్కిస్తున్నాయి. అప్పటివరకూ ఏ అనుభవమూ లేని ఆ కుర్రాడు పారదర్శకంగా కప్పిన టిష్యూ చీరెలో ఆమెని చూడగానే గిజగిజలాడిపోయాడు – హాయితో, తీవ్రతో! అతని మీనుంచి చూపు మరల్చకుండా అతడి దగ్గరకు అడుగులేసింది. నపుంసకుడ్ని సయితం రెచ్చగొట్టే విధంగా వుందామె. కోరికలతో కాగిపోతున్న అతడిని – ఆమె కావలింతలు, ముద్దుల కితకితలు అతడ్ని మండిస్తున్నాయి.

ఆమె మనసు ఉక్కిరి బిక్కిరయింది; ఒళ్ళు ఉప్పొంగింది; బ్లౌజు పీలికలయింది.


ఆమెలో వెచ్చని ఆవిరి.

రూ. 1,725/- [illegible] అర్థమైన కథ




బహుమతులు
అందజేస్తున్నవారు

YOU JUST CAN'T DIGEST UNLESS YOU MIX 'N' GRIND



KINETIC
KITCHEN MACHINE



**Highlights**
★ 450 Watts ★ Motor-ISI Standards
★ Blades and Jars of top grade Stainless Steel
★ Double Locking System ★ Overload Protection
★ 3 Jars for different operations

**Marketed by**
KINETIC MARKETING ASSOCIATES
7-148/2, Nagendra Nagar, Habsiguda,
Hyderabad-500 007. Phone: 852997

PRASAD & RK

ఆమె వీపు చుట్టూ చేతులు వేసి, నుదుటికి పెదవులు అద్ది, తమకంతో కనురెప్పలు వాల్చాడు; పడి లేచిన కెరటంలా వుక్కిరి బిక్కిరి చేశాడు. ఆ ఉధృతిలో తన శరీరాన్నంతటినీ లీనం చేశాడు.

"రామం... రేయ్ రామం...."– అని పిలువు కాదు, ఎవరో తట్టి లేపినట్లుంటే నిద్రలోంచి మేల్కొన్నాడు. ఆ పిలుపు తల్లిది. అతని తపస్సు భగ్నమయింది. "ఇప్పుడు టైమెంతయిందో తెలుసా, తొమ్మిది గంటలయింది. ఆఫీసుకి వెళ్ళవా?" అనడిగింది.

సమాధానంగా లేచి బాత్‌రూం వైపు నడిచాడు.

అతనికి సాధారణంగా కలలు రావు. వచ్చినా స్పష్టంగా రావు. కాని ఇప్పుడు వచ్చే కలల్లో స్పష్టత వుంది. తాను బ్రహ్మచారి. కాని ఎవరితోనో లైంగిక సంబంధంలో పాల్గొన్నట్టు కలలు వస్తున్నాయి. అది కూడా తపస్సు చేస్తున్నట్టు! అంతకుమించి – ఈ మధ్య సిటీ బస్‌లో, ఆఫీసులో ఎక్కడ పడితే అక్కడ తనకు తారసపడిన ఆడవాళ్ళంతా బట్టల్లేనట్లే కనిపిస్తున్నారు.

వారలా బట్టల్లేకుండా పబ్లిక్‌గా తిరగడం లేదు. ఒంటినిండా బట్ట కప్పకునే తిరుగు తున్నారు. కాని బట్టల్లేకుండా తిరుగుతున్నట్టు తనకి అనిపిస్తోంది. అంతే!!

ఎందుకిలా కలలొస్తున్నాయి? అని అతడు ఆలోచించలేదు.

ఆ కలలు హాయిగా వున్నాయి. మత్తుగా వున్నాయి. ఆఫీసు ఎగ్గొట్టి దుప్పటి కప్పకుని హాయిగా పడుకోవాలనిపిస్తోంది. పడుకుంటే ఎంత చక్కని కలలో!

* * *

ఆమె నవ్వింది –

నవ్వితే, సముద్రపుటలలు నల్ల రాళ్ళకేసి బలంగా కొట్టుకుంటున్నట్టుగా, మెత్తగా, బలంగా చప్పడయింది.

అద్దంలో తన రూపాన్ని చూసుకొని మురిసిపోతోందామె. పండిన నిమ్మపండులా శరీర ఛాయ, చక్కటి కళ్ళు, కోటేరులాంటి ముక్కు, నల్లగా నిగనిగలాడుతున్న ఒత్తయిన జుత్తు – ఇవి కాదు ఆమె అసలు ఆకర్షణ, గుండెలపై ఘనీభవించిన స్త్రీత్వం!!

పద్దెనిమిదేళ్ళ ఆడపిల్ల – ఇంటర్ పూర్తి చేయలేక ఇంటిపట్టునే వుంటున్న వయసొచ్చిన పిల్ల ఆలోచనలు ఏవైపు మళ్ళుతాయో ఆమె ఆలోచనలూ అక్కడే గుచ్చుకున్నాయి.

ఆమె నడుం చుట్టూ చెయ్యేసి నడిపిస్తున్న అతడి ఊపిరి వెచ్చగా ఆమె చెక్కిళ్ళను కాలుస్తోంది. చీర జాకెట్ విడిపోయేచోట అతడి చెయ్యి నెమ్మదిగా ముందుకు పాకుతోంది. షాంపూ చేసిన అతడి జుత్తు గాలికి కదులుతోంది. కన్నెపిల్ల గుండెకి గాయం చేస్తోంది. అతడి శరీరం మీద నుంచి వీస్తున్న ఇంటిమేట్ పరిమళం ఆమెను మత్తిల్లజేస్తోంది. నెమ్మదిగా ఆమెను కారువైపు నడిపించుకుంటూ వెళ్తున్నాడు.

"సుశీలా" – అన్న కేకతో అద్దం ముందు కూర్చుని అందాలు తీర్చిదిద్దుకుంటున్న సుశీల ఈ లోకానికి వచ్చింది.

"తెల్లారిందగ్గర్నుంచి అద్దం ముందే పొద్దుగుంకాలా?" – అరుస్తోంది బామ్మ.

"ఈ ముసలివాళ్ళు ఎప్పుడూ ఇంతే..." అని గొణుక్కుంది, కూర్చున్న చోటు నుంచి లేస్తూ!

చిన్నప్పుడు చందమామ చదివేది; అందులో అందాల రాజకుమారుడు తోటమాలి కూతుర్ని తొలి చూపులోనే ప్రేమించి పెళ్ళి చేసుకుని మహారాణిని చేసేవాడు. ఇప్పుడు తెలుగు నవలలు – సినిమాలు చూస్తోంది. కారు – డబ్బు – హోదా – బంగ్లా వున్న ఆరడుగుల అందగాడు అందమైన ఓ ఆడపిల్ల వ్యక్తిత్వానికి ముచ్చటపడి పెళ్ళి చేసుకుంటాడు.

తన అందాన్ని చూసి అలాటి వ్యక్తే తనకీ భర్తగా లభిస్తాడు.

ఆ రోజు కోసమే ఎదురు చూస్తోంది సుశీల!

***

ఇంటర్వ్యూకి వచ్చిన అభ్యర్థుల్ని– ఒక్కొక్కర్ని పిలుస్తున్నారు. శేఖర్‌కి చిరాకుగా వుంది. అతడి చిరాకుకి కారణం– అక్కడికి వచ్చిన అభ్యర్థులలో ఏ ఒక్కరికీ తనకు వున్న అర్హతలు లేవు. అసలు తనని ఇంటర్వ్యూ చేస్తున్న అధికారికి కూడా! ఇంకా చెప్పాలంటే – అన్ని క్వాలిఫికేషన్స్ వున్న తాను ఆ చిన్న ఉద్యోగానికి రావడమేమిటి?

చక్కని బంగ్లా–కారు ఇచ్చి పది వేల రూపాయల జీతంతో తన సేవల్ని ఏ కంపెనీ అయినా వినియోగించుకోవచ్చు! అలాటిది తాను అంత చిన్న ఉద్యోగం చేయడమా?

– ఇదీ శేఖర్ సమస్య.

* * *

"ఏరా, అమ్మాయి ఎలా వుంది?" – పెళ్ళి చూపులకి వచ్చిన రామంని ప్రశ్నించింది రామం అక్క.

"ఇంకా ప్రత్యేకంగా అడగాలా? అమ్మాయి చక్కని చుక్క" అన్నది రామం తల్లి.

వారు చూసిన ఆ అమ్మాయి – సుశీల

అదే సమయంలో సుశీల అభిప్రాయం అడుగుతోంది ఆమె తల్లి.

ఓ సాధారణ గుమస్తాని పెళ్లాడటమా?

"– ఇదిగో నీ కూతుర్ని ఈ సంబంధానికి ఒప్పిస్తావో, చస్తావో నీ ఇష్టం. కుర్రాడికి ఉద్యోగం వుంది. ఇంతకు మించిన సంబంధం నేను తీసుకురాలేను" – గదమాయించాడు సుశీల తండ్రి.

* * *

"నంబర్ ట్వంటీ ఫోర్ – ఎస్. శేఖర్" పిలుస్తున్నాడు బంట్రోతు.

ఛీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయాల్సిన తాను క్లార్కు ఉద్యోగానికి ప్రయత్నించడమా?

* * *

రామం– సుశీలల పెళ్ళి జరిగింది. తనకు రావలసినంత కట్నం రాలేదన్న అసంతృప్తి కన్నా అందమయిన భార్య దొరికిందన్న సంతృప్తి డామినేట్ చేసిందతడ్ని. ఆ మాటే అన్నాడు సుశీలతో– ఆమె సంతోషిస్తుందని!

శోభనపు పెళ్ళికూతురులా ముస్తాబయిన సుశీల మరోమారు అద్దంలో తన అందాన్ని చూసుకుంది. భర్త మాటల్ని గుర్తు తెచ్చుకుంది.

ముత్తయిదువులు గదిలోకి పంపారు. మంచం మీద కొత్త దుప్పటి పరిచారు. పక్కనే చక్కరకేళీలు, యాపిల్! తెల్లలుంగీ, షర్టులో రామం.

– శోభనపు గదిలో పడక పూలపాన్పులా వుంటుందని, ఆరడుగుల భర్త ఆర్తిగా తనని గుండెల మీదకి తీసుకుంటాడని, ఏమేమో ఊహించిన సుశీల ఆశాభంగానికి గురయింది. 'అదంతా సిగ్గు – భయం' అని సర్ది చెప్పకున్న రామం నెమ్మదిగా ఆమెను మంచం వైపు నడిపించాడు.

* * *

"ప్రభుత్వ అధికారిపై నిరుద్యోగి అఘాయిత్యం"

క్లాస్ ఫోర్ ఉద్యోగాలకు అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న అధికారి పట్ల ఇంటర్వ్యూకి వచ్చిన అభ్యర్థి అనుచితంగా ప్రవర్తించడమే గాక, ఆ అధికారిపై అఘాయిత్యానికి పాల్పడినందుకు గాను ఆ నిరుద్యోగిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

–ఇదీ ఆ వార్త!

ఆ నిరుద్యోగి – శేఖర్!

* * *

ఆ అందాల భరిణెను ఆక్రమించుకోవడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నాడు– రామం. ఏదో చేయాలన్న తపన, తానూ ఓ మగవాడ్నేనని నిరూపించుకోవాలన్న పట్టుదల అతడ్ని వివశుడ్ని చేస్తున్నాయి. ఎలాగయినా ఆ రాత్రికి ఆ పని కూడా ముగించాలని అతడు ప్రయత్నిస్తున్న కొద్దీ నీరుగారిపోతున్నాడు. అంగ ప్రవేశం జరగలేదు; ఆ తర్వాత అంగ స్తంభనే లేదు! పూర్వం తాను ఎందరో తారల్ని ఎన్నో విధాలుగా ఊహించుకునేవాడు. అంగ స్తంభన సక్రమంగానే వుండేది. స్వయంతృప్తి కూడా పొందేవాడు! కాని ఇప్పుడు... అతడి మెదడు పని చేయడం మానేసింది! తలలోని చెమట ముఖం మీదగా ధార కట్టసాగింది.

మనిషి పొట్టలో నుంచి కాక పాత చింతపండు బుట్టలో నుంచి ఊడిపడ్డట్టున్న అతడి వైఫల్యం చూసి ఆమె చిన్నగా నవ్వింది. ఆ నవ్వులో వెటకారం వుంది– సవాలు వుంది! అసలు నీవు నాకు మొగుడేంటి? అన్న భావన వుంది. అసలు నీవు మగాడివేనా? అన్న సందేహమూ వుంది. ఖిన్నుడయిపోయాడు రామం!


* * *

పోలీసు కస్టడీలో నున్న నిరుద్యోగి– శేఖర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ వార్త ఫోటోతో సహా అన్ని పత్రికలలో వెలువడింది.

* * *

తన భర్త నపుంసకుడు– అన్న భావన సుశీలకే కాదు, తాను భార్యని


## 10% డిస్కౌంట్



కైనెటిక్ ఎయిర్ కూలర్


కైనెటిక్ ఎయిర్ కూలర్లు, వాషింగ్ మెషీన్లు, కిచెన్ మెషీన్ల కొనుగోలుపై 10 శాతం తగ్గింపు పొందండి !

పాఠకుని పేరు :.................................

పూర్తి చిరునామా :.................................

.................................................

మీ దగ్గరలోని కైనెటిక్ డీలర్‌కి ఈ కూపన్ అందజేయండి



కైనెటిక్ వాషింగ్ మెషీన్

ప్రత్యేక సూచన : ఈ కూపన్ వినియోగించుకున్న ప్రతి 25 మందిలో ఒకరికి లక్కీడిప్ ద్వారా కైనెటిక్ కంపెనీ నుండి సర్‌ప్రైజ్ గిఫ్ట్ అందజేయబడుతుంది. కనుక మీ పూర్తి చిరునామా మరువవద్దు.

## ఈ కథలోని పాత్రల మానసిక చిత్రణ – సంఘటనలపై డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి వివరణ

* ఈ కథలోని మూడు పాత్రలూ కలల్లోనే జీవించాయి. అయితే రెండు పాత్రలు కన్న కలలకి, మూడో పాత్ర కలలకి చాలా తేడా వుంది. సుశీల, శేఖర్ పాత్రలు పగటి కలల్లో జీవించాయి; రామం పాత్ర కలల్లో జీవించింది. ఈ కథలో కలలు – పగటి కలలు గురించే కాక సెక్స్‌పట్ల సరైన అవగాహన లేకపోవడాన్ని కూడా ప్రస్తావించారు. కాని నేను ఈ విషయాన్ని ఇక్కడ ముచ్చటించబోవడం లేదు.

జూలియస్ సీజర్, టిప్పుసుల్తాన్ – తాము కన్న కలలు ఆధారంగా తమ యుద్ధ వ్యూహాల్ని రచించేవారట. అబ్రహాం లింకన్ తన హత్యని తన స్వప్నంలోనే ముందుగా వీక్షించాడట. ఇలా స్వప్న సామ్రాజ్యంలో చారిత్రక సాక్ష్యాలు ఎన్నెన్నో! స్వప్న సామ్రాజ్యంలో ప్రతి ఒక్కరూ కళాకారులే – ఆరాధకులే – ధీరువే – భీరువే!!

'స్వప్నం' జీవితంలో ఒక భాగం; కళారూపకాలకి ఉత్ప్రేరకం కూడా. 'కలలు ఎలా వుంటాయి?' అనడిగితే "– 'ఎక్స్‌ప్రెషనిజమ్' – 'ఫార్మలిజమ్' పేరుతో వెలువడే చిత్రాలలా వుంటాయి" అంటాను; "సర్రియలిజమ్ – దాదాఇజమ్ – డీకన్‌స్ట్రక్షన్ – అబ్సర్డ్ కవితల్లా వుంటాయి" అంటాను. కలలు ఆ వ్యక్తి శారీరక – మానసిక స్థితిని తెలియజేస్తాయని కొందరు; వ్యక్తిగత – సాంఘిక – రాజకీయ పరిస్థితుల్ని తెలుపుతాయని ఇంకొందరు అంటారు. 'సెక్స్‌పరమైన తీరని కోరికలే ఈ కలలకు కారణం' అంటారు ఫ్రాయిడ్. ఎవరు ఎన్ని విధాలుగా చెప్పినా సర్వజనామోదమైన కారణాన్ని మాత్రం ఇవ్వలేకపోయారు. కలలు ఎందుకు వస్తాయి? అన్న విషయమై మరోమారు స్పష్టంగా చెబుతాను (ఆ ఇతివృత్తంతో కథ ఏదైనా వస్తే). అలాగే 'తెల్లవారుజామున వచ్చే కలలు నిజమవుతాయి' అనడంలో నిజమెంతో కూడా చెబుతాను! మనిషికి వచ్చే కలల్ని తొమ్మిది రకాలుగా పేర్కొన్నారు. ఆ స్వప్నాలలో కనిపించే సింబల్స్‌కి నిర్దిష్టమైన వివరణ కూడా ఇవ్వడం జరిగింది (ఈ ఇతివృత్తాలతో కథలు వస్తే వివరణ ఇస్తాను).

డా॥ ఇండ్ల రామసుబ్బారెడ్డి

M.D. (PSYCH.), D.P.M. (NIMHANS), F.I.P.S.

**PSYCHIATRIST**



VISHNUVARDHANARAO STREET, SURYARAOPET,
VIJAYAWADA – 520 002.

కమ్మర్షియల్ సినిమాకి – రియలిస్టిక్ సినిమాకి వున్న తేడాయే స్వప్నానికి – జీవితానికి వున్న తేడా! జీవితంలో ఈ స్వప్నాలు 'ఎండమావి' లాంటివి. ఎండమావిని 'ఒయాసిసు'గా భ్రమిస్తే జీవితాలు భగ్నమౌతాయి.

సుశీల:

ఈ కథలో భ్రమకి, వాస్తవానికి తేడా తెలియక ఊహల్లో తేలిపోయే పాత్ర. చందమామ కథలోని రాకుమారుడు, యద్దనపూడి. నవలలోని రాజశేఖరం వచ్చి తనని పెళ్ళాడతాడని భ్రమపడే అమాయకురాలీమె. రామంతో పెళ్ళితో ఈమె స్వప్నం చెదిరిపోయింది. కాని వాస్తవాన్ని జీర్ణించుకోలేకపోయింది; రామంని భర్తగా అంగీకరించడానికి ఆమె మనసు ఎదురుతిరిగింది. ఫలితంగా శోభనంనాడు ఆమె యోని కండరాలు బాగా బిగుసుకోవడం; అంగప్రవేశం కష్టమవడం జరిగింది. రామం పట్ల జుగుప్సతో వున్న ఆమె వెంటనే అతడికి నపుంసకత్వం అంటగట్టింది. పెళ్ళయిన నాలుగయిదు నెలలలోపు విడాకులకు దారితీసే సంఘటనలలో అధిక శాతం ఈ కోవకే చెందుతాయి. కొంతకాలం కాపురం చేస్తే – పిల్లలు పుడితే సర్దుకున్న జంటలు నాకు చాలా తెలుసు.

రామం:

యవ్వనంలో తృళ్ళిపడే వయసు. తమకు కాబోయే శ్రీమతిలో ఓ శ్రీదేవిని, ఓ విజయశాంతిని, ఓ రోజాని, ఓ మీనాని వెదుక్కునే కుర్రవాళ్ళు – తనకు కాబోయే శ్రీమతిలో తన అభిమాన నటి పోలికలు వున్నాయని పెళ్ళికి అంగీకరించినవారు నాకు చాలా మంది తెలుసు. జీవితంలో పగటి కలలుకనే ఎందరో సుశీలలు, మరెందరో రామంలు!

అందరికీ నా విజ్ఞప్తి – పెళ్ళికి ముందు మీ సమీపంలోని క్వాలిఫైడ్ సైకియాట్రిస్టుని కలవండి. నిర్మొహమాటంగా, నిరభ్యంతరంగా చర్చించండి. మీ భ్రాంతుల్ని పోగొట్టడానికి, మీ అభిరుచికి తగిన భాగస్వామిని ఎన్నుకోవడానికి సహకరిస్తారు. పాశ్చాత్య దేశాలలో ఇది జరుగుతున్న కథే!

శేఖర్:

జీవితంలో నిరాశ – నిస్పృహకి గురయిన ఎందరో విద్యావంతులకి ఈ పాత్ర ప్రాతినిధ్యం వహిస్తుంది. ఎంత చదువుకున్నవారయినా మెంటల్ ఇంబాలెన్స్‌కి గురయినప్పుడు – లైఫ్‌లో డిప్రెషన్ స్టార్టయినప్పుడు వెంటనే మీ సమీపంలోని క్వాలిఫైడ్ సైకియాట్రిస్టుని సంప్రదించండి.

ముక్తాయింపు:

ఈ కంప్యూటర్ యుగంలో యువతరం మానసికంగా ఒత్తిడికి గురవడం; జీవితంలో సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం జరుగుతోంది. అటువంటివారు సైకియాట్రిస్టు సహకారాన్ని తీసుకోవడం చాలా మంచిది.

సుఖపెట్టలేనన్న భావన రామంకి కూడా కలిగింది. తక్షణ కర్తవ్యం ఏమిటి? భార్యకు విడాకులు ఇవ్వడమా? పెళ్ళయిన నెల రోజులలోనే విడాకులు – అంటే తాను నపుంసకుడ్నని అందరికీ తెలిసిపోతుంది. ఆ అవమానాన్ని తాను భరించలేడు. అందుకు ఒకటే మార్గం– తాను ఆత్మహత్య చేసుకోవడం. లేదా భార్యని చంపేయడం... కాని పక్షంలో తాను ఆమెని చూసీ చూడనట్టు వదిలేయడం. మరొక మార్గం వుంది– ఆమె కన్నెపిల్ల కాదని అభాండం వేయడం. సుశీల ద్వారా ఈ విషయం బయటకు పొక్కక ముందే తాను ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి.

* * *

సుశీల కూడా దాదాపుగా అలాగే ఆలోచిస్తోంది!

తాను అందగత్తె. తన అందాన్ని చూసి కట్నం లేకుండా చేసుకునేవారు. కాని అమ్మ, నాన్న తొందరపడి ఈ పెళ్ళి చేశారు. మంచి సంబంధాలు – కట్నంతో ప్రమేయం లేకుండా పిల్ల అందంగా వుంటే చేసుకుంటామని చెప్పేవారు ఎందరు లేరు? అటువంటి సంబంధాలను వెతకలేక తన గొంతుక కోశారు. మొగుడు మగాడు కాకపోయినా పెళ్ళయిన ఆడదానిని – అదీ కట్నం సరిగా ఇవ్వలేని పిల్లని ఎవరు చేసుకుంటారు?

" ఈ విషయం ముందుగా చెబితేనే మంచిది. లేకుంటే ఇతడితో కాపురం చేశాను– అనుకుంటారు" అని అనుకున్నది సుశీల

* * *

"రామం సంసారానికి పనికి రాడు" అని సుశీల చెప్పేలోపే "ఆ అమ్మాయి కేరక్టర్ మంచిది కాదు" అని వాగాడు రామం! తర్వాత కథ మామూలే... ◆